మన
# ప్రజాప్రతినిధి
దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి: 2 సంచిక: 93 ఆదివారం, జనవరి26 2025, పేజీలు - 4 వేల:2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH


## బిజెపి బీఆర్ఎస్ చర్చకు సిద్ధమా

**-దావోస్ పెట్టుబడులపై బిజెపి బీఆర్ఎస్ చర్చకు సిద్ధమ**
**-10 సంవత్సరాలలో తీసుకురాని పెట్టుబడులు ఒకే సంవత్సరంలో తీసుకువచ్చిన ఘనత మా ముఖ్యమంత్రి రేవంత్ అన్నదే**
**-సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు**
**-రాష్ట్ర ఎస్సీ నాయకులు బొమ్మలు యాదగిరి. రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పూజల గోపికృష్ణ. రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి కలీముద్దీన్ డిమాండ్**

మనప్రజాప్రతినిధి//సిద్దిపేట:దావోస్ పెట్టుబడులపై బిజెపి.బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు చర్చకు సిద్ధమేన అని రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు బొమ్మలు యాదగిరి. రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గోపికృష్ణ. రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి కలిమోద్దీన్ గార్లు నేడు సిద్దిపేట కాంగ్రెస్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ సమావేశంలో మాట్లాడుతూ పది సంవత్సరాలలో మీరు తీసుకురాని పెట్టుబడులు ఒకే సంవత్సరంలో తీసుకువచ్చిన ఘనత మా కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అంతర్జాతీయ స్థాయి కి తీసుకుపోతున్న మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మరియు ఐటి శాఖ మంత్రి దూదిల్ల శ్రీధర్ బాబు గార్లకు కృతజ్ఞతలు తెలుపుతూ 2025 రూపాయలు ఒక లక్ష 78 వేలకోట్ల రూపాయలు పెట్టుబడులు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి తీసుకురావడం టిఆర్ఎస్ బిజెపి నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ పెట్టుబడులకు కేరాఫ్ గా మారిందన్నారు అలాగే రాష్ట్రంలో విదేశీ పెట్టుబడులతో 50 నుండి 70 వేల ఉద్యోగాలు అదనంగా రానున్నాయని అన్నారు. కాంగ్రెస్ ఉంటేనే పెట్టుబడులు వస్తాయని మరోసారి నిరూపించబడింది విదేశీ పెట్టుబడిదారులకు కాంగ్రెస్ పార్టీపై నమ్మకం ఉంది అని అన్నారు కాంగ్రెస్ పార్టీ ఏ నిర్ణయం తీసుకున్న తెలంగాణ ప్రజల భవిష్యత్తు దృష్టి లో పెట్టుకుంటుంది కెసిఆర్ పదేళ్ల కాలంలో 27 వేల కోట్లు మాత్రమే తెచ్చారని గుర్తు చేశారు.తెలంగాణ కు మీరు చేసింది ఏమి లేదు అని.తెలంగాణ ప్రజలను మాయమాటలతో మోసం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వహాబ్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు అజ్మత్, మెరుగు.యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బొమ్మల ప్రవీణ్,జిల్లా కిసాన్ కాంగ్రెస్ కార్యదర్శి జనార్ధన్ రెడ్డి .సాదుల సాయి ప్రతాప్.మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్ రెడ్డి.యన్ ఎస్ యూ ఇ జిల్లా వైస్ ప్రెసిడెంట్ చోటఅజ్మత్, రమేష్, గొలుసుల రాజు, వంశీ ,జునేద్ తదితరులు పాల్గొన్నారు



## క్యాలెండర్ ఆవిష్కరణ

**-మనప్రజాప్రతినిధి దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ నూరుద్దీన్ ఫారూఖ్ -ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేసే ఏకైక గొప్ప వృత్తి విలేఖరి -ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక పనిచేస్తూ ప్రత్యేక పాత్ర పోషిస్తుంది**



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జవహర్ నగర్:జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ నూరుద్దీన్ ఫారూఖ్ చేతుల మీదుగా మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహమ్మద్ నూరుద్దీన్ ఫారూఖ్ మాట్లాడుతూ ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేసే ఏకైక గొప్ప వృత్తి విలేఖరి అని ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక పనిచేస్తూ ప్రత్యేక పాత్ర పోషిస్తుందని తెలిపారు. పత్రిక యాజమాన్యానికి సిబ్బందికి విలేఖరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ అబ్బు, మైనార్టీ సోదరులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణచేసిన మేయర్

**-మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక క్యాలెండర్ఆవిష్కరించినజవహర్నగర్మేయర్ శాంతి కోటేష్ గౌడ్-ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లిపరిష్కరించే దిశగా మన ప్రజా ప్రతినిధి దినపత్రిక పనిచేస్తూ ప్రత్యేక పాత్ర పోషిస్తుంది -జర్నలిస్టులు ప్రజల పక్షాన పోరాడాలి-ఎవరికి భయపడకుండా నిర్భయంగా నిస్పం కోచంగా వార్తలు రాయాలన్నారు-మనప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందన్నారు**

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జవహర్ నగర్:జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేయర్ దొంతగోని శాంతి కోటేష్ గౌడ్ చేతుల మీదుగా వారి కార్యాలయంలో మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ దొంతగోని శాంతి కోటేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేసే ఏకైక గొప్ప వృత్తి విలేఖరి అని ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక పనిచేస్తూ ప్రత్యేక పాత్ర పోషిస్తుందని తెలిపారు. పత్రిక యాజమాన్యానికి సిబ్బందికి విలేఖరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నాగరాణి, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన ఈగ శ్వేత రాజు

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ దమ్మాయిగూడ: -మన ప్రజాప్రతినిధి దినపత్రిక క్యాలెండర్-ఆవిష్కరించిన మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేత రాజుమేడ్చల్ జిల్లా కీసర మండల్ దమ్మైగూడ మున్సిపల్ ఆర్జికే కాలనీ పరిధిలో మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేత రాజు ముదిరాజ్ చేతుల మీదుగా మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ను వారి పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈగ శ్వేత రాజు ముదిరాజ్ మాట్లాడుతూ ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేసే ఏకైక గొప్ప వృత్తి విలేఖరి అని ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక పనిచేస్తూ ప్రత్యేక పాత్ర పోషిస్తుందని ఈ సందర్భంగా పత్రిక యాజమాన్యానికి సిబ్బందికి విలేఖరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుల్తానా,రమాదేవి, సైదా, ఆలియా, రేష్మ, సత్యవతి, విజయ్, కొండమ్మ, అంజమ్మ, అనిత, లక్ష్మీ, జరీనా, యాదమ్మ, శ్రీలక్ష్మి, గున్న, కార్యకర్తలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు





## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ దినోత్సవం

నేరేడుచర్ల//మన ప్రజాప్రతినిధి:నేరేడుచర్ల లయన్స్ క్లబ్ మరియు ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం నాడు లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో ప్రభుత్వ కళాశాల, స్పందన కళాశాల విద్యార్థులకు, ఓటర్ దినోత్సవం పై వ్యాసరచన పోటీలను, ఓటు పై ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి మాట్లాడుతూ18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ప్రభుత్వం కల్పించిన ఓటు హక్కు వరం లాంటిదని అన్నారు. యువతి ,యువకులు, ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం వ్యాసరచన పోటీలలో గెలుపొందిన స్పందన మరియు ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు క్లబ్ వారు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ వెంకటరమణ అధ్యాపకుడు సైదులు, స్పందన కళాశాల కరస్పాండెంట్ కట్ట ప్రవీణ్ రెడ్డి, లైన్స్ క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి జనరల్ సెక్రెటరీ సైదిరెడ్డి, పూర్ణచంద్రారెడ్డి రాపోలు నవీన్ అధ్యాపకులు నగేష్ శ్రీనివాస చారి ,సైదిరెడ్డి , ఆంజనేయులు, కావ్య తదితరులు పాల్గొన్నారు.



## కౌన్సిల్ సమావేశం

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జవహర్ నగర్:- మేయర్ శాంతి, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, కమిషనర్ డాకు నాయక్ జవహర్ నగర్ మునిసిపల్ కార్యలయం నందు మేయర్ శాంతి ఆధ్వర్యంలో కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించడం జరిగినది.ఇట్టి కార్యక్రమములో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఇది వరకు కౌన్సిల్ ఆమోదం తెలిపినటువంటి పలు అభివృద్ధి పనులను పూర్తి కానివి అన్ని పూర్తి చేయవలసినదిగా తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ డి. డాకు నాయక్ , డిప్యూటి మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్త ,మునిసిపల్ మేనేజర్ నగేష్ బాబు , ఆర్ ఓ వెంకటేష్ , కార్పొరేటర్లు ,కో ఆప్షన్ సభ్యులు జూనియర్ అసిస్టెంట్ లు మరియు మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

